క్లుప్తంగా

అమ్మవారి లడ్డు వేలం



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం నిర్వాహకులు లడ్డు వేలం నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన కింగ్స్ యూత్ క్లబ్ సభ్యులు రూ.45వేలకు లడ్డును దక్కించుకున్నారు. యూత్ సభ్యులు సాజీద్, పర్వేజ్, రజినీకాంత్, రితీష్, శ్రీకాంత్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, విజయ్, సాయి, రాజు, అనిరుద్, శరత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలోని మున్నూరుకాపు సంఘ సభ్యులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అంకాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పిప్రి ఉప సర్పంచ్ ఆసపురం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ గుండా లింగన్న, వీడీసీ అధ్యక్షుడు భోజన్న, అల్లెం నరేష్, ఆకుల నవీన్, ఆకుల గంగారాం పాల్గొన్నారు.

కొనసాగిన కార్మికుల దీక్షలు



బోధన్: తమ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 80వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. తమకు రావాల్సిన బకాయి వేతనాలను చెల్లించి, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు బషీర్, అన్వర్‌మియా తదితరులు ఉన్నారు.

మేడపాటిని కలిసిన బాధితుడు



బోధన్: నవీపేట మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ ఉపాధి కోసం మలేషియా వెళ్లి సాంకేతిక కారణాల వల్ల కొన్ని నెలలుగా అక్కడే చిక్కుకుని ఇబ్బందులు పడ్డాడు. ఈ విషయాన్ని స్థానిక బీజేపీ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రామకృష్ణను ఇటీవల స్వదేశానికి రప్పించారు. ఈనేపథ్యంలో పట్టణంలోని మేడపాటి ప్రకాష్‌రెడ్డిని మంగళవారం రామకృష్ణ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర పథకాలపై ప్రచారం



నవీపేట: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటేయాలని ఆయన ప్రజలను కోరారు. నాయకులు ద్యాగ సరిన్, ఆనంద్, వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నవీపేట: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో మొదటి విజేతగా నిలిచిన మర్రిపెద్ద ప్రసాద్‌కు 2 గ్రాముల బంగారం, రెండో విజేత భీమర్తి స్వాతికి వెండి దేవిప్రతిమను అందజేశారు. నిర్వాహకులు మ్యాక లక్ష్మణ్, లోకం నర్సయ్య, ఆడెపు గంగాధర్, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.



పెర్కిట్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు..



చిక్కడపల్లిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు..



జాన్కంపేట్‌లో..



భీమునిగుట్ట గ్రామంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా దసరా వేడుకలు

సాక్షినెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం దసరా(విజయదశమి) వేడుకలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, జంబి(జమ్మి)చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవార్ల ఆలయాలు, మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ బంగారం(జమ్మి ఆకులను) ఇచ్చిపుచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలు పట్టణాలు, గ్రామాల్లో దసరా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, రావణాసురుడి దహనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రూర్‌లో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి డ్రామ కంపెని ఆర్టిస్టుల కల్చరల్ ప్రోగ్రాం ఆకట్టుకుంది.



పడగల్‌లో ఏర్పాటు చేసిన రాముడు, రావణుడి ప్రతిమలు





ఆర్మూర్‌లోని జంబిహనుమాన్ ఆవరణలో రావణ దహనం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.. తరలివచ్చిన ప్రజలు



రెంజల్‌లో..



బాల్కొండ మండల కేంద్రంలో..



ఆర్మూర్‌లో రథంపై కొలువుదీరిన శ్రీవారు



కమ్మర్‌పల్లిలో..



బాల్కొండలో దసర ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజలు



బాల్కొండలో వాహన పూజ నిర్వహిస్తున్న సర్పంచ్, తదితరులు



రథోత్సవంలో పాల్గొన్న ఆర్మూర్ పట్టణ ప్రజలు





మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు.. కార్యక్రమంలో పాల్గొన్న వీడీసీ ప్రతినిధులు

నిమజ్జనం.. శోభాయమానం



ఆర్మూర్‌లో నృత్యాలు చేస్తున్న భక్తులు



రానాకలాన్‌లో..



వీరన్నగుట్ట గ్రామంలో..



రుద్రూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: దేవి శరన్నవరాత్రుల్లో పూజలందుకున్న దుర్గామాత ఉత్సవాలు ముగిశాయి. అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా కొనసాగింది. మహిళలు మంగళహారతులతో అమ్మవారి శోభాయాత్రకు స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నారులు కోలాటాలు, దాండియ ఆడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈసందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేయగా, పలు గ్రామాల్లోని విగ్రహాలను బాసర వద్ద గల గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

బోధన్ పట్టణంలో..

బోధన్ పట్టణంలో దుర్గాదేవి నిమజ్జనం సందర్భంగా సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాతను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూజారి లింగం, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్ ఆధ్వర్యంలో అమ్మవారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అర్చకులు మహేష్ పఠాక్, శివ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, చక్రేశ్వర ఆలయం చైర్మన్ బీర్కూర్ బుజ్జి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బాగారెడ్డి, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



కొల్‌పూర్‌లో దుర్గామాత శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న చిన్నారులు, మహిళలు



రెంజల్‌లో..





బోధన్‌లో పూజలు నిర్వహిస్తున్న సార్వజనిక్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు.. నృత్యాలు చేస్తున్న యువకులు



నవీపేటలో..



బాబాపూర్ గ్రామంలో..

మిత్రుడి కుటుంబానికి చేయూత



డొంకేశ్వర్(ఆర్మూర్): తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో, అతడి స్నేహితులంతా కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మండలంలోని నికాల్‌పూర్ గ్రామానికి చెందిన గంట చిన్నయ్య నెల క్రితం మరణించాడు. దీంతో 2001–02 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన మృతుడి మిత్రులు రూ.56వేల నగదును చిన్నయ్య కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు) – 9.40. భగవంత్‌కేసరి(తెలుగు) – 4.10 లియో(తెలుగు) – 10.30
స్క్రీన్-2 –	లియో(తెలుగు) – 11.15. 2.40. 6.05. 9.30
స్క్రీన్-3 –	భగవంత్ కేసరి (తెలుగు) – 11.55. 3.20. 6.45. 10.10
స్క్రీన్-4 –	టైగర్ నాగేశ్వరరావు (తెలుగు)–11.15. 2.50. 6.25. 10.00

భారతీయ జనతా పార్టీలో పలువురి చేరిక





నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాకేశ్‌రెడ్డి.. మాక్లూర్ మండలంలో..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్, శాపూర్, కోమట్‌పల్లి ఎంపీటీసీ రాణిమురళి, డొంకేశ్వర్ ఉప సర్పంచ్ నాగిరెడ్డి మంగళవారం బీజేపీలో చేరారు. వారికి ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు పోతుగంటి సురేందర్, అన్నారం ఎంపీటీసీ సంజీవ్ ఉన్నారు.

మాక్లూర్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీజేపీలో చేరారు. వారికి ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు సురేష్‌నాయక్, జలంధర్, రాజు, బాబురావు, సుభాష్, గణేష్ తదితరులు ఉన్నారు.

జపాన్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

బోధన్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సంబురాలు ఎల్లలుదాటింది. జపాన్‌దేశ రాజధాని టోక్యోలో స్థిరపడిన తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ సంబరాలను సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ విషయాన్ని మంగళవారం నిర్వాహకులు తెలిపారు. బోధన్‌లోని రైతు కుటుంబానికి చెందిన బండారు పోశెట్టి కూతురు బండారు ప్రియాంక, కేశ గణేష్‌ల ఆధ్వర్యంలో తెలంగాణవాసులు కలిసి సంప్రదాయ వస్త్రాలను ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మలను ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసి, నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడిపాడారు.





జపాన్ రాజధాని టోక్యోలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణవాసులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899